విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
సోమవారం 26 జనవరి 2026

# పెన్నార్ ఎత్తిపోతల పథకాన్ని పునః ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ







- నాడు 804 కోట్లు కేటాయింపు నేడు 54 కి మీ ప్రాజెక్ట్ పనులు పునః ప్రారంభం
- పరిటాల రవీంద్ర ఆశయ సాధన లక్ష్యం
- ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్ కు ఘన స్వాగతం పలికిన
- తెదేపా మండల కన్వీనరు బోయ గంతి శ్రీనివాసులు, పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ బాబు

ఆత్మకూరు, జనవరి 25 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం కేంద్రానికి సమీపంలోని పి. కొత్తపల్లి పంప్ హౌస్-2 పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి ఆదివారం రోజున ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ కు స్థానిక తెదేపా పార్టీ కార్యనిర్వాకులైన ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు, పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక చౌదరి, మరియు స్థానిక తెదేపా నాయకులు రైతులు, మహిళలు,ప్రజలు కార్యకర్తలు బాన సంచాలు కాల్చి గజమాలతో అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ ప్రత్యేక పూజలు నిర్వహించి కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రభుత్వ అధికారులతో కలసి ప్రాజెక్టు పనులను పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ నాడు పరిటాల రవీంద్ర నియోజకవర్గంలోని నిరుపేదల కోసం రైతుల యొక్క ప్రయోజనాలు కాపాడాలని లక్ష్యంతో ప్రతి ఎకరాకు నీరు అందించాలనే పరిటాల రవీంద్ర దశాబ్ద కాలంనాటి కళ కూటమి ప్రభుత్వం రాకతో మళ్లీ నెరవేర పోతుందని ఆమె అన్నారు. జిల్లాలోని అత్యంత వర్షపాతం తక్కువ ఉన్న కరువు ప్రాంతంగా రామగిరి మండలంలోని పేరూరు ప్రాజెక్టుకు కృష్ణాజలాలు అందించే లక్ష్యానికి మళ్లీ అడుగులు పడ్డాయని రాప్తాడు నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల పథకం పనులు పునః ప్రారంభమయ్యాయని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ అన్నారు,రామగిరి మండలం పేరూరు వద్ద 1.81 టి.యం.సిల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించిన అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ ఆయకట్టు పరిధిలో 10వేల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉందని ఈ ప్రాజెక్టుకు నీరందించాలని మాజీ మంత్రి పరిటాల రవీంద్ర చాలా ప్రయత్నాలు చేశారు. కానీ నాటి పరిస్థితుల్లో అది సాధ్యం కాలేదని ఆ కలను రాప్తాడు నియోజకవర్గం ప్రస్తుత ఎమ్మెల్యే గా ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో సాధించేందుకు అడుగులు వేశామని 2018లోనే ఈ ప్రాజెక్టుకు కృష్ణజలాలు అందించే పనులు ప్రారంభమయ్యాయని కానీ గత ప్రభుత్వం హయాంలో ఈ ప్రాజెక్టును పూర్తిగా నిర్వీర్యం చేశారని మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చి రాకనే ప్రాజెక్టు పనులు ప్రారంభించామని ఆమె అన్నారు. 2018లో పరిటాల రవి వర్ధంతి రోజున 804కోట్లతో పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు మంజూరు చేసారన్నారు. ప్రాజెక్టు వద్ద ఒక పైలాన్ కూడా నిర్మించినట్టు చెప్పారు. జీడిపల్లి నుంచి పేరూరు వరకు 54కిలోమీటర్ల మేర కాలువ, 4లిఫ్ట్ లు, 112 స్ట్రక్చర్లతో పాటు, సోమరవాండ్లపల్లి, పుట్టకనుమ రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. రైతులు కూడా ఎంతో మంచి హృదయంతో ఈ ప్రాంతానికి నీరు వస్తే చాలన్న ఉద్దేశ్యంతో భూములిచ్చారన్నారు. పనులు కూడా కొంత వరకు జరిగాయన్నారు. భూములు కోల్పోయిన రైతులకు పరిహారం కూడా కొందరు రైతులకు అందించామన్నారు.ఎన్నికల ముందే తాము స్పష్టంగా చెప్పామని అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టును పునఃప్రారంభిస్తామని ఇప్పుడు దానిని నిలబెట్టుకుంటున్నామన్నారు. వైసీపీ ఈ పథకానికి తొలగించిన పరిటాల రవి పేరును మళ్లీ చేరుస్తూ జీవో ఇచ్చారన్నారు. ఆ రోజు పరిటాల రవీంద్ర ఈ ప్రాంతానికి నీరు తీసుకురావాలని తపించారని ఆమె అన్నారు. దశాబ్ద కాలం తర్వాత ఈ కల నెరవేరే రోజు వచ్చిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఏడాది లోపు ఈ ప్రాజెక్టును పూర్తి చేసి నీరు అందిస్తామని ఆమె చెప్పారు. భూములిచ్చిన రైతులందరికీ పరిహారం అందిస్తామని.. ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. ప్రస్తుతం 45కిలోమీటర్ల మేరకు కాలువ నిర్మాణం పూర్తైందని.. మరో 14కిలోమీటర్లు నిర్మించాల్సి ఉందన్నారు. ఇందుకు రైతులంతా సహకరించాలని కోరారు. మరోవైపు పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గానికి ఈ రోజు నిజమైన పండుగ లాంటిదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ ప్రాంత ప్రజలు ఎప్పుడూ రుణపడి ఉంటారన్నారు. 2014కు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన పాదయాత్రలో ఈ ప్రాంతానికి వచ్చి ప్రజల కష్టాలు చూశారన్నారు. అందుకే అధికారంలోకి వచ్చాక పరిటాల రవీంద్ర వర్ధంతి రోజునే దావోస్ లో ఉన్నప్పటికీ ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. పుట్టకనుమ రిజర్వాయర్ అన్నది ఈ ప్రాంతానికి ఎంతో అవసరమని.. ఆరోజు ఎన్టీఆర్ కూడా ఇక్కడ రిజర్వాయర్ నిర్మించాలని చూశారన్నారు. ఇలాంటి వాటిని కూడా గత ప్రభుత్వం నిర్వీర్యం చేశారని కానీ చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక ఇక్కడ నియోజకవర్గంలోని పరిస్థితిని వివరించగానే పథకం పునః ప్రారంభానికి శ్రీకారం చుట్టారని పరిటాల శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మండల తేదీపా నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, పార్టీ శ్రేణులు, రైతులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## చీకటి ఒప్పందంతోనే రాయలసీమ లిఫ్ట్‌కు సమాధి

అనంతపురం, జనవరి 25 (అనంత ప్రభ)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చంద్రబాబు చీకటి ఒప్పందం చేసుకుని రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సమాధి కడుతున్నారని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ఆపేయడంతో సీమ ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుండడంతో హంద్రీనీవా ద్వారా నూటా తొంబ్బై రోజుల్లో నలభై టీఎంసీలు తరలించామంటూ డ్రామాలకు తెరలేపారని మండిపడ్డారు. ఆదివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు ఎప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నా ప్రచార ఆర్భాటం తప్పితే చిత్తశుద్ధితో ఏపనీ చేయరని విమర్శించారు. అపద్ధాలు చెప్పడంలో చంద్రబాబుకు సాటెవరూ లేరని ఎద్దేవా చేశారు. హంద్రీనీవాకు ఎన్టీఆర్ శంకుస్థాపన చేసి పునాదిరాయి మాత్రమే వేశారన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు 1996లో ఉరవకొండలో హంద్రీనీవాకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. మళ్లీ 1999లో నలభై టీఎంసీలు కాదని ఐదు టీఎంసీలకే హంద్రీనీవాకు కుదించి ఆత్మకూరులో శంకుస్థాపన చేశారని తెలిపారు. 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఐదు టీఎంసీల జీవోను రద్దు చేసి నలభై టీఎంసీలకు చేశారని అన్నారు. ఆ తర్వాత పనులు వేగవంతం అయ్యాయని, దాని ఫలితంగానే 2012 నుంచి రాయలసీమకు కృష్ణాజలాలు వస్తున్నాయన్నారు. 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక అనంతపురంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం సందర్భంగా హంద్రీనీవా సామర్థ్యాన్ని పది వేలకు పెంచాలని తాము కోరిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ తర్వాత 6300 క్యూసెక్కుల సామర్థ్యంతో పనులు చేయడానికి నిధులు మంజూరు చేయడంతో పాటు వైసీపీ హయాంలోనే టెండర్లు పూర్తయ్యాయని తెలిపారు. అదేవిధంగా శ్రీశైలంలో ఏనిమిది వందాల



అడుగుల నుంచే నీటిని తీసుకునేలా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు వైఎస్‌జగన్ శ్రీకారం చుట్టారని తెలిపారు. కానీ, 2024లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తన స్వార్థరాజకీయాల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చీకటి ఒప్పందం చేసుకుని సీమ ప్రాజెక్ట్‌కు సమాధి కట్టారన్నారు. స్వయంగా తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా రేవంత్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని ఉటంకించారు. హంద్రీనీవా ద్వారా 14 ఏళ్ల నుంచి రాయలసీమకు నీళ్లు వస్తున్నాయని.. ఎన్నడూ లేని విధంగా ఈసారే నలభై టీఎంసీలు తెచ్చినట్లు చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. 1995 నుంచి 1999 వరకు అధికారంలో ఉన్న చంద్రబాబు తన పాలనలోనే గాలేరు నగరి, హంద్రీనీవా పూర్తి చేసి ఉంటే.. 2004లో ఏర్పడిన బ్రిజేష్ ట్రిబ్యునల్‌తో రాయలసీమ నీటి వాటా వచ్చేదని స్పష్టం చేశారు. చంద్రబాబు చేతగానితనంతోనే రాయలసీమ నీటివాటానే చేజార్చుకున్నామన్నారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా హంద్రీనీవా ద్వారానే 2016--17లో 38 టీఎంసీలు..2018--

6లో

## జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు వేలూరు రంగయ్యకు ఘన సన్మానం

యాడికి, జనవరి 25 (అనంత ప్రభ)

అనంతపురం పార్లమెంట్ కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం అనంతపురంలోని కమ్మ భవన్ నందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాడికి మండలానికి చెందిన వేలూరు రంగయ్య జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా జిల్లా మరియు యాడికి మండల టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మరియు ఇతర కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. వేలూరు రంగయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ



బలోపేతానికి కృషి చేస్తానని తెలుపుతూ, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డికి, తాడిపత్రి ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డికి, జిల్లా మరియు యాడికి మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల టిడిపి నాయకులు గొర్తి రుద్రమ నాయుడు, మాదాల అనిల్, దడియాల ఆది, పరిమి చరణ్, నెట్టికంటయ్య తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## గణితంలో విజన్ విద్యార్థుల సరికొత్త చరిత్ర

యాడికి, జనవరి 25 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రానికి చెందిన విజన్ హైస్కూల్ విద్యార్థులు గణిత రంగంలో అరుదైన ఘనత సాధించారు. చిన్న వయస్సులోనే తమ అసాధారణ ప్రతిభను ప్రపంచానికి చాటుతూ మూడు వేర్వేరు ప్రపంచ రికార్డులను తమ ఖాతాలో వేసుకుని యాడికికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపును తీసుకువచ్చారు. ఈ అద్భుత విజయంపై విద్యావర్గాలు,తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి , మాజీ శాసన సభ్యులు జేసీ ప్రభాకర్ రెడ్డి విజేత విద్యార్థులకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేసి ఘనంగా అభినందించారు. చిన్న వయస్సులోనే ఇలాంటి విజయాలు సాధించడం అభినందనీయమని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రికార్డు వివరాలు యెలిగండ్ల భవ్య శ్రీ 50 అంకెల సంఖ్యను 25తో అత్యంత వేగంగా గుణించిన ప్రపంచ రికార్డును భవ్య శ్రీ నెలకొల్పింది. 2025 డిసెంబర్ 29న జరిగిన రికార్డు ప్రయత్నంలో ఆమె కేవలం 42 సెకన్లు 98 మిల్లీసెకన్లలో గణిత గుణక్రియను విజయవంతంగా పూర్తి చేసి వరల్డ్‌వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో అధికారిక స్థానం దక్కించుకుంది. తుంగా జాహ్నవి మెంటల్ మ్యాథ్స్‌లో ఐదవ వర్గమూలాలను అత్యధికంగా పరిష్కరించిన టీనేజర్‌గా జాహ్నవి ప్రపంచ రికార్డు సాధించింది. 2026 జనవరి 3న జరిగిన రికార్డు ప్రయత్నంలో ఆమె 55 సెకన్లు 37 మిల్లీసెకన్లలో 30 ఫిఫ్త్ రూట్ లెక్కలను మానసికంగా పరిష్కరించి విశేష ప్రశంసలు అందుకుంది. మరాటి వర్షితా బాయి 50 అంకెల సంఖ్యను 125తో అత్యంత వేగంగా గుణించి ప్రపంచ రికార్డును వర్షితా బాయి సొంతం చేసుకుంది. 2025 డిసెంబర్ 31న జరిగిన రికార్డు ప్రయత్నంలో ఆమె 41 సెకన్లు 15 మిల్లీసెకన్లలో లెక్కను పూర్తి చేసి గణిత రంగంలో అరుదైన ఘనత





సాధించింది. ఈ మూడు ప్రపంచ రికార్డులు విజన్ విద్యాసంస్థల అధినేత విశ్వనాథ్ సమర్థ నాయకత్వం, నిరంతర ప్రోత్సాహం, అలాగే వేదిక్ మ్యాథ్స్ ట్రైనర్ అనిల్ బండారు కఠిన సాధన, నిశిత మార్గదర్శకత్వం వల్లే సాధ్యమయ్యాయని విద్యార్థులు వెల్లడించారు. విజన్ స్కూల్‌లో గణితాన్ని కేవలం పాఠ్యాంశంగా కాకుండా ఆలోచనా సామర్థ్యం, వేగం, ఖచ్చితత్వాన్ని పెంపొందించే శాస్త్రంగా బోధిస్తున్నామని పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు. ఈ విజయాలు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ప్రపంచ స్థాయిలో రాణించగలరని చాటి చెప్పాయని అన్నారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు ఘనంగా అభినందించగా, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ రికార్డులు సాధించాలని ఆకాంక్షించారు

## సంతేకుడ్లూరులో దశమ వార్షిక బ్రహ్మోత్సవాల మహావైభవం.

ఆదోని, జనవరి 25 (అనంత ప్రభ)

సంతేకుడ్లూరు గ్రామం శుక్రవారం భక్తి, సంప్రదాయం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా మారింది. గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మి చెన్నకేశ్వర స్వామి వారి దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా, అపూర్వ భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతూ పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, హోమాలు నిర్వహించగా, అనంతరం కల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సామూహిక వివాహ కార్యక్రమాలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంప్రదాయ విలువలు, సామాజిక బాధ్యతను ప్రతిబింబించేలా ఈ వివాహాలు శాస్త్రోక్తంగా, ఆడంబరంగా నిర్వహించబడ్డాయి. గ్రామస్తుల సహకారంతో పేద కుటుంబాలకు ఇది ఒక అపూర్వ అవకాశం కావడం విశేషం.గ్రామస్తులు మరియు తెలుగుదేశం--బీజేపీ పార్టీల నాయకుల ఆహ్వానం మేరకు, స్వామివారి కల్యాణోత్సవానికి తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొని, అనంతరం



సామూహిక వివాహాల్లో పాల్గొన్న నూతన దంపతులకు ఆశీర్వాదాలు అందజేశారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, సమృద్ధిగా సాగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ పంపావతి, మధు, బజారప్ప, రాగప్ప, రాఘవరెడ్డి, మహాలింగసిద్ధ, శ్రీరాములు, ఓంకార్, విజయ్, ముకన్నా, సిద్ధ, చంద్ర, ఎరప్ప, నాగరాజ్, మల్లికార్జున, దేవేంద్ర, కపటి మాధవ్ తదితర నాయకులతో పాటు గ్రామ పెద్దలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అందరి సమిష్టి కృషి, సహకారంతో సంతేకుడ్లూరు గ్రామంలో నిర్వహించిన దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత ఘనంగా, విజయవంతంగా ముగిశాయి. ఈ వేడుకలు గ్రామంలో భక్తి ప్రవష్యం తో మరింత బలపరచడమే కాకుండా సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచాయి

## యాడికిలో ఓటర్ దినోత్సవం నిర్వహణ




యాడికి, జనవరి 25 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్వో దామోదర్ నాయుడు విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకుని బాధ్యతాయుతమైన ఓటరుగా నిలవాలని సూచించారు. యువతలో ఓటు హక్కుపై అవగాహన పెంపొందించడమే ఈ దినోత్సవ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, జనవరి 25 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో ఆదివారం అన్నదానం నిర్వహించారు. ఓబులాపురం ప్రాంత వాసులైన వెన్నపూస లక్ష్మిరెడ్డి కుటుంబం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. వెన్నపూస లక్ష్మిరెడ్డి పొలంలో బోరు వేయగా సమృద్ధిగా నీళ్లు లభించడంతో, ఆ కృతజ్ఞతగా ఆశ్రమంలోని నిరాశ్రయులకు అన్నదానం చేశారు. లక్ష్మిరెడ్డి, భార్య లక్ష్మి నారాయణమ్మతో పాటు వారి కుటుంబ సభ్యులు ఆశ్రమానికి వచ్చి స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్‌తో పాటు ఆశ్రమ వాసులు లక్ష్మిరెడ్డి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా టిడిపి పార్లమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరి చుక్కలూరు విజయలక్ష్మికి సన్మానం



యాడికి, జనవరి 25 (అనంత ప్రభ)

యాడికి మండలం వేములపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకురాలు చుక్కలూరు విజయలక్ష్మి జిల్లా టిడిపి పార్లమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం అనంతపురం జిల్లా కేంద్రంలోని కమ్మ భవన్‌లో జిల్లా టిడిపి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి విజయలక్ష్మి మరింత కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చుక్కలూరు రామచంద్రారెడ్డి, చుక్కలూరు జయలక్ష్మి, భారతి, ప్రతాప్ రెడ్డి, నాగశేషుడు, అఖిల్, నారాయణ, ప్రవీణ్, షరీఫ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నూతన జిల్లా కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



అనంతపురం, జనవరి 25 (అనంత ప్రభ)

అనంతపురం నగరంలో కమ్మ భవన్ నందు జరిగిన టిడిపి నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారు హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడిగా పూల నాగరాజు గారు, ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్ చౌదరి గారితో పాటు పార్లమెంట్ కమిటీ సభ్యులతో మంత్రి పయ్యావుల కేశవ్ గారు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గుమ్మనూరు జయరాం గారు, అస్మిత్ రెడ్డి గారు, బండారు శ్రావణి శ్రీ గారు, పలు కార్పోరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికై, ప్రమాణస్వీకారం చేసిన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు శుభాకాంక్షలు తెలియజేశారు

## తెలుగుదేశం ఆధ్వర్యంలో నూతన పదవులు. పట్నం నగేష్



అనంతపురం, జనవరి 25 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు అనంతపురం జిల్లాలో నూతనంగా తెలుగుదేశం పదవులు ఇవ్వడం జరిగింది జిల్లా ఉపాధ్యక్షుడుగా దండవారపల్లి బండి ఆదినారాయణ గారికి మరియు జిల్లా అధికారి ప్రతినిధిగా పెద్దమట్ల గొంది గ్రామానికి చెందిన అనిల్ కుమార్ యాదవ గారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్నం నగేష్.కాయల రమణా యాదవ్.జింకల వెంకట్ రమణ.దాల్ వీరాంజనేయులు భాష.పుల్లయ్య.తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

## యాడికి భైరవకొండలో మాఘమాస మహోత్సవాలు



యాడికి, జనవరి 25 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రములోని ప్రసిద్ధ భైరవకొండపై వెలసిన శ్రీ విజయాంబికా సమేత భైరవలింగేశ్వర స్వామి ఆలయంలో గత 50 సంవత్సరాలుగా మాఘమాసాన్ని పురస్కరించుకుని ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించటం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ సంప్రదాయం ప్రకారం ప్రతి సంవత్సరం మాఘమాసంలో భైరవలింగేశ్వర స్వామికి, శ్రీ విజయాంబికా దేవి అమ్మవారికి పంచామృతాభిషేకాలు, విశేష అలంకరణలు, ప్రత్యేక అర్చనలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఈ సంవత్సరం మాఘమాసంలో కూడా స్వామివారికీ, అమ్మవారికీ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. భక్తులు ఈశ్వరునికీ అమ్మవారికీ కలిపి అభిషేకం చేయించి స్వామి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావచ్చని పేర్కొన్నారు. ఫిబ్రవరి 15వ తేదీ ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా విశేష పూజలు నిర్వహించనుండగా, ఫిబ్రవరి 16వ తేదీ సోమవారం ఉదయం శ్రీ విజయాంబికా సమేత భైరవలింగేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా జరుగనుంది. అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు సాయంత్రం రథోత్సవం కూడా ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ వెల్లడించింది. ఈ పవిత్ర కార్యక్రమాలకు భక్తాదులందరూ పెద్ద సంఖ్యలో హాజరై, స్వామివారి కృపకు పాత్రులై, కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా ఆలయ కమిటీ వారు కోరారు


## పరీక్షల సమయంలో ప్రశాంతతే విజయానికి మార్గం -- విజన్ విద్యాసంస్థల అధినేత విశ్వనాధ్



యాడికి, జనవరి 25 (అనంత ప్రభ)

పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో పదవ తరగతి విద్యార్థుల్లో సహజంగా ఏర్పడే భయం, ఆందోళన, మానసిక ఒత్తిడి వారి భవిష్యత్తుపై ప్రభావం చూపే స్థాయికి చేరుతుందని విజన్ విద్యాసంస్థల అధినేత విశ్వనాధ్ తెలిపారు. ఈ ఒత్తిడిని తగ్గించి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు పరీక్షల సమయంలో ఒత్తిడి నియంత్రణ అనే అంశంపై అనంత ప్రభ పత్రిక ద్వారా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విశ్వనాధ్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలను జీవితంతో పోల్చి భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పరీక్షలు జీవితంలోని ఒక దశ మాత్రమేనని, అవే విజయానికి చివరి మెట్టు కాదని అన్నారు. అనవసరమైన ఒత్తిడి వల్ల విద్యార్థులు ఇప్పటికే నేర్చుకున్న విషయాలను కూడా సరిగా రాయలేకపోవచ్చని, అందుకే ముందుగా మనసును ప్రశాంతంగా ఉంచుకోవడం అత్యంత అవసరమని సూచించారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని, ప్రతి రోజు చదువుకు కేటాయించే సమయాన్ని సక్రమంగా విభజించుకోవాలని తెలిపారు. నిరంతరంగా చదవడం వల్ల అలసట పెరుగుతుందని, అందువల్ల మధ్య మధ్యలో చిన్న విరామాలు తీసుకోవడం ద్వారా ఏకాగ్రత పెరుగుతుందని పేర్కొన్నారు. తగిన నిద్ర, సమతుల్యమైన ఆహారం మానసిక స్థిరత్వానికి ఎంతో దోహదపడతాయని వివరించారు. పరీక్షలకు ముందు రోజుల్లో కొత్త విషయాలపై దృష్టి పెట్టకుండా ఇప్పటికే చదివిన పాఠ్యాంశాలను పునశ్చరణ చేయాలని, ముఖ్యంగా నమూనా ప్రశ్నపత్రాల సాధనతో ఆత్మవిశ్వాసం మరింత పెరుగుతుందని విశ్వనాధ్ తెలిపారు. పరీక్ష హాల్లో ప్రశ్నపత్రాన్ని చూసి ఆందోళన చెందకుండా, ప్రశ్నలను జాగ్రత్తగా చదివి సమయపాలనతో సమాధానాలు రాయాలని సూచించారు. భయం లేదా ఆందోళన కలిగినప్పుడు ధ్యానం వంటి సాధనలను అలవాటు చేసుకోవడం ద్వారా మనసు ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలపై అధిక అంచనాలు పెట్టకుండా, వారిని ప్రోత్సహిస్తూ మానసికంగా బలపరచాల్సిన అవసరం ఉందన్నారు. చివరగా విద్యార్థులు కష్టపడి చదివి ధైర్యంగా పరీక్షలను ఎదుర్కుంటే తప్పకుండా విజయం సాధిస్తారని విశ్వనాధ్ ధీమా వ్యక్తం చేశారు

## జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు వేలూరు రంగయ్యకు ఘన సన్మానం



యాడికి, జనవరి 25 (అనంత ప్రభ)

అనంతపురం పార్లమెంట్ కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం అనంతపురంలోని కమ్మ భవన్ నందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాడికి మండలానికి చెందిన వేలూరు రంగయ్య జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా జిల్లా మరియు యాడికి మండల టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మరియు ఇతర కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. వేలూరు రంగయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలుపుతూ, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డికి, తాడిపత్రి ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డికి, జిల్లా మరియు యాడికి మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల టిడిపి నాయకులు గొర్తి రుద్రమ నాయుడు, మాదాల అనిల్, దడియాల ఆది, పరిమి చరణ్, నెట్టికంటయ్య తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉత్తనూరు రైతు సంబరాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

- ఎద్దుల విజేతలకు బహుమతులను అందజేసిన తోపుదుర్తి సోదరులు
- రెండు రాష్ట్రాలు విడిపోయినప్పటికీ ఆత్మీయంగా మనసులు ఎప్పటికీ కలిసే ఉంటాయి



ఆత్మకూరు, జనవరి 25 (అనంత ప్రభ)

తెలంగాణ రాష్ట్రం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఉత్తనూరు రైతు సంబరాల్లో ఆదివారం రోజున రాప్తాడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఎద్దుల పోటీల సంబరాల్లో పాల్గొన్నారు. ఈ ఎద్దుల పోటీల లో గెలుపొందిన విజేతలకు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి బహుమతులు అందజేశారు. తెలంగాణ రాష్ట్రం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఉత్తనూరు శ్రీశ్రీశ్రీ ధన్వంతరి వెంకటేశ్వరస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా ఆదివారం రైతు సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా ఎద్దుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహువంతులను తోపుదుర్తి కుటుంబం విరాళం ప్రకటించింది. ముఖ్య అతిథులుగా హాజరైన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రూ. 50 వేలు, రెండో బహుమతి రూ. 40 వేలు, మూడో బహుమతి రూ.30 వేలు, నాల్గో బహుమతి రూ. 20 వేలు, ఐదో బహుమతి రూ. 10 వేలు అందజేశారు. రైతు సంబరాల సభలో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలు అన్నదమ్ముల్లా భౌగిళికంగా విడిపోయినా ఆత్మీయంగా మనసులు ఎప్పటికీ కలిసే ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎద్దుల పోటీలు విజేతలకు బహుమతులను తోపుదుర్తి కుటుంబం విరాళం అందించింది. మన సంస్కృతి, భాష, సంప్రదాయాలు పుట్టినప్పటి నుంచి వస్తున్నాయి. ఎప్పటికీ అలాగే ఉండాలని కోరుకుంటున్నా. ప్రతి ఏటా ఈ ఉత్సవాలకు తోపుదుర్తి కుటుంబం తమవంతు సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన అన్నారు

## వైయస్ఆర్ సీపీ బలోపేతమే లక్ష్యంగా గ్రామ కమిటీ



రాప్తాడు, జనవరి 25 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం రూరల్ మండలం పాపంపేట పంచాయతీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ, స్థాయి కమిటీల నిర్మాణానికి సంబంధించిన అవగాహనా కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారు మాట్లాడుతూ, అందరూ సమన్వయంతో, ఎలాంటి లోపాలు లేకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో గ్రామ కమిటీలను పటిష్టంగా, త్వరితగతిన ఏర్పాటు చేసేలా స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు..

ప్రతి స్థాయి నాయకులు, కార్యకర్తలు -- గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు -- అందరికీ సరైన స్థానం లభించేలా, ప్రతి ఒక్కరి కృషి గుర్తింపు పొందేలా, పార్టీకి గట్టి పునాది వేసి భవిష్యత్తు విజయాలకు మార్గం సుగమం చేసేలా ఈ నిర్మాణం తీర్చిదిద్దాం. కమిటీల ఏర్పాటు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ సంపూర్ణ సహకారం అందించి ఈ పనిని త్వరగా పూర్తి చేయాలని, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కోరారు

## పంపునూరు లో వైసిపి గ్రామ కమిటీ, రచ్చబండ కార్యక్రమం



ఆత్మకూరు, జనవరి 25 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం పంపునూరు గ్రామంలో ఆదివారం రోజున రాష్ట్ర వైసీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సూచన మేరకు ఆత్మకూరు వైసీపీ మండల కన్వీనర్ బాల పోతన్న , వైస్ ఎంపీపీ విజయ్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో పంపనూరు గ్రామంలో ఆదివారం రోజున వైసీపీ గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. వైసిపి మండల కన్వీనర్ మాట్లాడుతూ భవిష్యత్తులో వైసిపి పార్టీని ఎలా బలోపేతం చేయాలి. అలాగే పార్టీ విధి విధానాలను రచ్చబండ కార్యక్రమం ద్వారా వైసీపీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. పార్టీ కి అండగా ఉండి పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందని వారు తెలియజేశారు. అనంతరం వైసిపి గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఏ.ఓబుళపతి ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎడమల ఎర్రి స్వామి, మండల కన్వీనరు బాలపోతన్న, వైస్ ఎంపీపీ విజయ్ కుమార్ నాయక్, వైస్ సర్పంచ్ అశోక్ కుమార్ నాయక్, మాజీ సర్పంచ్ వన్నూరప్ప,పార్టీ కార్యకర్తలు, సి.రామచంద్ర, కేశవ నాయక్, బి ఎల్ ఏ ఎడమల వేణు, శ్రీరాములు,బాలకృష్ణ, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ఆదివారం రోజున ప్రత్యేక పూజలు



ఆత్మకూరు, జనవరి 25 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామంలో వెలిసినటువంటి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి ఆదివారం సంధర్భంగా స్వామి వారికి పాలాభిషేకం పంచామృత అభిషేకం , అలంకరణ,ఆకుపూజ ,అర్చన మహానైవేద్యం , మహామంగళహారతి, పల్లకి సేవ మరియు కుజదోష, కాలసర్పదోష, సర్పదోష, నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హోమము" నిర్వహించడమైనది, స్వామివారి అభిషేకం మరియు హోమము యందు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నట్లు చాలా కార్య నిర్వాహన కలిగి బాబు ఆలయ కార్య నిర్వహణ అధికారి బి. బాబు, ఆలయ కమిటీ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ ఆనంద్ తెలియజేశారు

## శ్రీ గుండు నాగప్ప స్వామికి ఆదివారం ప్రత్యేక పూజలు



కూడేరు, జనవరి 25 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని కొర్రకోడు,చోళసముద్రం గ్రామాల మధ్య వేసినటువంటి శ్రీ గుండు నాగప్ప స్వామి వారి ఆదివారం రోజున ఆలయ కమిటీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాల యందు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు

## కమ్మూరులో నేడు రైతు టీవీ ఆధ్వర్యంలో రైతు ఆట..పాట




కూడేరు, జనవరి 25 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని కమ్మూరు గ్రామం లో గ్రామ సచివాలయం ఎదురుగా "రైతు టీవీ" ఆధ్వర్యంలో 26-1-2026 తేదీ సోమవారం రోజున మధ్యాహ్నం 3 గంటలకు రైతు సోదరులు ఉత్సాహం కోసం "రైతు టీవీ" ఆధ్వర్యంలో రైతుల ఆట.. పాట నిర్వహించనున్నారు. అనునిత్యం చెమటోడ్చి పనిచేస్తున్న రైతన్న కళ్ళల్లో ఆనందం చూడాలని ఆ రైతు కుటుంబాలు కూడా సంబరాలు జరుపుకోవాలని "రైతు టీవీ" రైతు ఆట..పాట నిర్వహించనుంది. రైతు అవలంబిస్తున్న జీవన విధానం పద్ధతులపై మరియు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై నూతన పద్ధతులను రైతులకు తెలియజేయడమే కాకుండా చిన్న పాటి పోటీలను నిర్వహించడం జరుగుతుంది. పోటీలో గెలుపొందని విజేతలకు రైతు పనిముట్లను బహుమతిగా ఇవ్వడం జరుగుతుంది. ఆసక్తిగల రైతు బాంధవులు రైతులు, ప్రజలు, అందరూ ఆహ్వానితులే మరిన్ని వివరాలకు 78933 99881 ఈ ఫోన్ నెంబర్ ని సంప్రదించగలరు.

## శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవం కార్యక్రమం



గుడిబండ, జనవరి 25 (అనంత ప్రభ)

గుడిబండ మండలం హిరేతిరిపి గ్రామం నందు శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న రొల్ల జడ్పిటిసి అనంతరాజు గారు మడకశిర బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశ్వత్ నారాయణ గారు గుడిబండ జడ్పిటిసి బి ఎన్ భూతరాజు గారు మరియు రొల్ల వైఎస్ఆర్సిపి కన్వీనర్ నరసింహ రెడ్డి గారు మరియు ఎంపీటీసీ రంగనాథ్ గారు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

AP 4PG 26 - 1- 2026 MONDAYY qxp_Layout 1 26-01-2026 07:54 AM Page 3



# పసుపు జెండా రెపరెపలాడితేనే మనందరికీ భవిష్యత్తు

అనంతపురం, జనవరి 25 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు తెలుగుదేశం పార్టీ రెపరెపలాడుతుంటేనే మనందరికీ భవిష్యత్ ఉంటుందని.. విబేధాలను పక్కన పెట్టి 2029లో కూడా అధికారమే లక్ష్యంగా పని చేద్దామని అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడు పూల నాగరాజు, మంత్రి పయ్యావుల, జిల్లా ఎమ్మెల్యేలు పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవం అట్టహాసంగా సాగింది. కమ్మభవన్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, గుమ్మనూరు జయరాం, అస్మిత్ రెడ్డి, బండారు శ్రావణి, వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాల బొజ్జమ్మ, మాంసాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ నాయుడు, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అర్షదుల్లా, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా జెండా వందనం చేసిన అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ తర్వాత అధ్యక్షుడిగా పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్ చౌదరి, టిడిపి పార్లమెంట్ కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం చేశారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తామని.. కార్యకర్తలకు నిత్యంగా ఉంటామని వారు చెప్పారు. ముందుగా అధ్యక్షుడు పూల నాగరాజు మాట్లాడుతూ ఒక సామాన్యుడిని ఏ స్థాయికి అయినా తీసుకెళ్లగలిగేది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు. అందుకు ఉదాహరణ నేనేన్నారు. ఎక్కడో నూటాముప్పై కిలోమీటర్ల దూరంలో ఒక మారుమూల గ్రామానికి చెందిన నన్ని ప్రోత్సహించి.. ఆ స్థాయికి చేర్చిందన్నారు. మా ఇంట్లో ఎవరూ రాజకీయాల్లో లేరని.. ఒక సామాన్య కార్యకర్తగా 42ఏళ్ల క్రితం పార్టీలో చేరారనని మొదటి జడ్పీటీసీగా, ఆ తర్వాత జడ్పీ ఛైర్మన్ గా, ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ గా ఇప్పుడు జిల్లా అధ్యక్షుని వరకు వచ్చానంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు చలువేనన్నారు. జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ నన్ను నమ్మి ఈ అవకాశం ఇచ్చారని..వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీని ముందుకు తీసుకెళ్తానన్నారు. ఆ రోజు సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ఈ పార్టీ అనునిత్యం ప్రజల కోసం పని చేస్తోందన్నారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల పరిస్థితిని తెలుసుకుని అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలన్నీ ఏపీకి వస్తున్నాయంటే అది నారా లోకేష్ వల్లనేనన్నారు. ముఖ్యమంత్రి సతీమణి భువనమ్మ కార్యకర్తల సంక్షేమం కోసం అను నిత్యం పరితపిస్తున్నారన్నారు. వారి కుటుంబంలో పిల్లల చదువులు, వైద్యం, ఉద్యోగాల వంటి వాటికి సహకారం అందిస్తున్నారన్నారు. ఇలా కార్యకర్తల సంక్షేమం అనునిత్యం పరితపించే పార్టీలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు. మనమంతా పార్టీని కాపాడుకుంటూ.. భావితరాల భవిష్యత్ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబుకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం ఉన్నా మేమున్నామని... పార్టీ కార్యాలయం సమస్యల్ని పరిష్కరించే వేదిక అవుతుందన్నారు. వచ్చే అన్ని ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తన వంతుగా పని చేస్తానని పూల నాగరాజు స్పష్టం చేశారు.



జిల్లా ప్రజల రుణం తీర్చుకునేలా పని చేద్దాం.. పయ్యావుల పిలుపు

అనంతపురం జిల్లా ప్రజలు మనపై ఎంతో నమ్మకంతో పద్నానాలుగు అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాల్లో గెలిపించారని.. వారి రుణం తీర్చుకునే విధంగా పని చేయాల్సిన బాధ్యత మన పై ఉందని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. జిల్లా పార్టీని ఆ రోజు తొలి అధ్యక్షుడు ఆదినారాయణ దగ్గర నుంచి పూల నాగరాజు వరకు అందర్నీ చూస్తున్నానని.. ఇప్పటి వరకు నాయకులు మారి ఉండొచ్చు కానీ కార్యకర్తలు మాత్రం మారలేదన్నారు. ప్రతి పల్లెలో జెండా కర్ర పట్టుకుని కార్యకర్త నిలబడితేనే మనం ఈ స్థాయికి వచ్చామన్నారు. అధికారంలోకి వచ్చాక కార్యకర్తలు గుర్తుకు రావడం లేదన్నారు. చాలా మంది తమకేదో చేయలేదని బాధపడరని.. తమకు గుర్తింపు, గౌరవం ఉండాలని కోరుకుంటున్నారన్నారు. అప్పుడప్పుడు కొందరు అలిగి దూరంగా ఉంటారని... అలాంటి వారి దగ్గరకు మనమే వెళ్లాలన్నారు. అనేక ఆటుపోట్లను ఎదుర్కొని ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబడ్డారని.. ఆయన రాష్ట్రం కోసం ఇరువైనాలుగు గంటల శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం, మన పిల్లల భవిష్యత్ కోసం ఆయన్ని మరో పదేళ్ల పాటు అధికారంలో ఉంచాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. చిన్న చిన్న వాటి విషయంలో మనం అలిగి దూరంగా పోతే మనమే నష్టపోతామన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఇంత బలంగా ఉన్న పార్టీ మరేది లేదన్నారు. ఇప్పటికే అరువై కి పైగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని.. వైసీపీ నాయకులు ఇప్పటికీ మనపై విషప్రచారాన్ని ఆపలేదన్నారు. రాయలసీమ ప్రాజెక్టును ఆపేశారని గగ్గోలు పెడుతున్నారని.. ఆప్రాజెక్టు వలన జిల్లాకు వచ్చే ప్రయోజనం, నష్టం ఏంటో చెప్పాలన్నారు. హంద్రీనీవా ద్వారా రికార్డ్ స్థాయిలో నలభై టీఎంసీల నీరు తీసుకొచ్చామని..ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనత అన్నారు. అనంతపురం జిల్లా పేరును ప్రధాని నోటి వెంట పలికారని.. చంద్రబాబు కూడా సీమ భవిష్యత్ కోసం తపిస్తున్నారన్నారు. కేంద్ర సహకరిస్తే రాయలసీమ భవిష్యత్ ను చంద్రబాబు మారుస్తారన్నారు. ప్రజలు, కార్యకర్తల ఆశలు, ఆకాంక్షల కోసం అహర్నిశలు శ్రమించాలని ఆయన నూతన కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు...

గ్రూపులు వద్దు.. ఐక్యంగా ముందుకెళ్దాం.. ఎమ్మెల్యేల పిలుపు

ప్రమాణ స్వీకారోత్సవంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ప్రమాణ-స్వీకారోత్సవానికి ఇంత మంది హాజరయ్యారంటే మన పార్టీ ఎంత బలంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఓవైపు రాష్ట్రం కోసం.. ఇంకో వైపు పార్టీ కోసం అనునిత్యం ఆలోచించే నాయకుడు మంత్రి నారా లోకేష్ అన్నారు. కోటి సభ్యత్వాలు జరిగాయంటే..అది నారా లోకేష్ ఘనతేనన్నారు. కేవలం వంద రూపాయలతో ఐదు లక్షల బీమాతో పాటు ఒక కార్యకర్త కుటుంబానికి అండగా పార్టీ నిలబడుతోందన్నారు. పార్టీలో గ్రూపులు ఏమాత్రం మంచిదికాదన్నారు. దీని వలన మనం నష్టపోవడమే కాకుండా అవతలి వారికి అవకాశం ఇచ్చినట్టు ఉంటుందన్నారు. అధ్యక్షుడు పూల నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతమవుతుందన్నారు..

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేయాలని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నూతన కమిటీ సభ్యులకు సూచించారు. 5కోట్ల ముందికి ఇచ్చిన హామీలను అమలు చేస్తూ.. దేశం మొత్తం మన వైపు చూసేలా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారన్నారు. ఒక సామాన్యుడికి అవకాశాలు కల్పించాలంటే అది తెలుగుదేశంతోనే సాధ్యమన్నారు. ఒక బీసీ నాయకుడికి అధ్యక్ష బాధ్యతలు ఇచ్చారని.. నాగరాజు, శ్రీధర్ చౌదరిలు జోడెద్దులు లాగా పని చేయాలన్నారు. 7నియోజకవర్గాల్లో ఎవరికి ఏ కష్టం వచ్చినా.. జవాబుదారీతనంగా ఉండాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని చోట్ల మనమే గెలవాలన్నారు. అసలు మిగిలిన పార్టీల వారికి ఓటు అడిగే హక్కు కూడా లేదన్నారు. గ్రూపు రాజకీయాలను ఎవరూ ప్రోత్సహించవద్దని.. దాని వలన నష్టం తప్ప ఎవరికీ లాభం ఉండదన్నారు.

తాడిపత్రి ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ నేను కోరేది ఒక్కటేనని అది పార్టీ కోసం కష్టపడ్డ వారికి న్యాయం చేయాలన్నారు. అధిష్టానానికి, కార్యకర్తలకు జిల్లా కమిటీ ఒక వంతెన లాంటిదన్నారు. ఎవరైతే పార్టీ కోసం కష్టపడ్డారో, నష్టపోయారో వారిని గుర్తించాలని విజ్ఞప్తి చేశారు...

శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ అన్నారు. పార్టీ కోసం ఇక్కడ సైనికుల్లా పని చేస్తున్నారన్నారు. వీరందరికీ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. అధ్యక్షుడు పూల నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని.. 2029లో కూడా పార్టీ అధికారంలోకి వచ్చేలా పని చేద్దామని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీఅ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.









## పొట్ట క్లీన్ అవ్వాలా? ఇవిగో చిట్కాలు

శంఖ ప్రక్షాళన

ఇది చిన్న, పెద్ద ప్రేగులను శుభ్రపరిచే పాత టెక్నిక్. దీన్ని ఖాళీ పొట్టతో ఉదయానే చేయాలి. ఇందుకోసం పది గ్లాసుల గోరువెచ్చని నీటిలో చిటికెడు ఉప్పు కలుపుకుని తాగేయాలి. ఈ నీటిని తీసుకునేటప్పుడు లోతైన శ్వాస తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ నీరు తాగాక సింపుల్‌గా ఉండే యోగసనాలు వేయాలి. ఇలా శారీరక శ్రమ చేయడం వల్ల పేగుల్లో కదలిక ఉంటుంది. పేగుల మూలల్లో ఉన్న వ్యర్థాలు కూడా మలం ద్వారా బయటికి పోతాయి.

పీచు ఆహారం

ఆహారంలో పీచు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం. మసాలాలు, నూనెలు దట్టించిన ఆహారాన్ని రోజూ తినడం వల్ల పేగుల్లో వ్యర్థాలు చేరుతాయి. పీచు నిండిన కూరగాయలను ఉడికించి తినాలి. అలాగే పండ్లను అధికంగా తీసుకోవాలి. ఇవి కొన్నిరోజుల పాటూ తీసుకోవడం వల్ల పేగులు శుభ్రపడతాయి. ఆ సమయంలో మాంసం, తీపి, కారం, మసాలాలు వేసిన పదార్థాలు తినకూడదు.

హైడ్రేషన్‌జి

వ్యాధులను నయం చేయడానికి నీరు చాలా అవసరం. కాబట్టి దానికి ప్రాధాన్యత ఇవ్వాలి. మీరు తినడానికి 30 నిమిషాల ముందు, భోజనానికి ఒక గంట తర్వాత ఒక గ్లాసు నీరు త్రాగాలి. అలా చేయడం వల్ల పేగు సరైన పనితీరు మెరుగుపడుతుంది. పేగులను డిటాక్స్ చేయాలంటే మజ్జిగ, నిమ్మరసం తాగాలి. ఇది శరీరానికి కావల్సినంత శక్తిని అందిస్తుంది, అదే సమయంలో పెద్ద పేగులను కూడా శుభ్రపరుస్తుంది.

## క్యాబేజీ తింటే బరువు తగ్గుతారా? ఏ వేళలో తింటే మంచిది?



క్యాబేజీ అంటే చాలా మందికి నచ్చదు. కారణం దాని నుంచి వచ్చే పచ్చి వాసన. కానీ ఇది తినడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, కాంపౌండ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి క్యాన్సర్ కారకాలని నిరోధించి శుభ్రపరుస్తాయి. బరువు తగ్గడానికి సహాయం చేస్తుంది. జీర్ణవ్యవస్థకి సరిగా ఉండేలా చేస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీరం కొలెస్ట్రాల్ స్థాయిలని తగ్గిస్తుంది.

బరువు తగ్గడంలో క్యాబేజీ ఎలా పని చేస్తుంది?

ఇందులో ఫైబర్, వాటర్ కంటెంట్ సమృద్ధిగా ఉంటుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. పొట్ట(గట్)ను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీవక్రియని మెరుగుపరిచి టాక్సిన్స్ ని బయటకి పంపేందుకు సహకరిస్తుంది. దీన్ని పులియబెట్టి తీసుకుంటే ప్రోబయోటిక్స్ ని పెంచుతుంది. ఇది గట్ ఆరోగ్యానికి మంచిది. ఒక కప్పు క్యాబేజీ తీసుకుంటే 33 కేలరీలు అందుతాయి. కొవ్వు అసలు ఉండదు. ఫైబర్ ఎక్కువగా ఉండటం పొట్ట ఎక్కువ సేపు నిండుగా ఉన్న అనుభూతి కలిగిస్తుంది. కొవ్వును రక్తంలో శోషించకుండా బయటకి తీస్తుంది. క్యాబేజీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. క్యాన్సర్ కణాల పురోగతిని నిరోధిస్తుంది.

ఎర్ర క్యాబేజీలోని యాంటీ ఆక్సిడెంట్లు ఆంథోసైనిన్లు ఏర్పడటాన్ని నెమ్మదిస్తాయి. ఇప్పటికే శరీరంలో ఉన్న క్యాన్సర్ కణాలని కూడా చంపుతుంది. క్యాబేజీలో ఉండే గ్లుటామైన్ అనే అమైనో యాసిడ్ బలమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ ఏంజెట్ గా పనిచేస్తుంది. విటమిన్ కె ఉండటం వల్ల మెదడు ఆరోగ్యానికి మంచిది. క్యాబేజీలో దాదాపు 20 రకాల ఫ్లేవనాయిడ్లు, 15 ఫినాల్స్ ఉన్నాయని పరిశోధకులు వెల్లడించారు. ఇది కార్డియో వాస్కులర్ ప్రమాదాలని తగ్గిస్తుంది. కాల్షియం, పొటాషియం రక్తపోటుని నియంత్రించడంలో సహాయపడతాయి.

ఈ ముప్పు కూడా ఉంటుంది జాగ్రత్త

క్యాబేజీ చల్లని వాతావరణంలో పెరుగుతుంది. సహజంగా పోషకాలని కోరుకునే మొక్క, బ్యాక్టీరియా, శిలీంధ్రాలు,ఇతర పరాన్నజీవులు ద్వారా సంక్రమణకి గురవుతుంది. అందుకే దీన్ని తీసుకునే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఆయుర్వేదం ప్రకారం క్యాబేజీ తీసుకోవడం వాత, పిత్త, కఫాల్లో మార్పులు తీసుకొస్తుంది. క్యాబేజీ చల్లని వాతావరణంలో పెరగడం వల్ల వాతాన్ని పెంచుతుంది. వాత తీవ్రతని తగ్గించడానికి ఆకుకూరలు మెత్తగా కోసి అందులో వేసుకుని తినొచ్చు. సుగంధ ద్రవ్యాలు, నూనెతో బాగా ఉడికించుకుని తీసుకోవచ్చు. శీతాకాలం, వసంతకాలంలో ఇది పిత్త, కఫ దోషాలని పెంచుతుంది. వాత సమస్య ఉన్న వాళ్ళు దీన్ని తింటే జీర్ణం కావడం కష్టం. వెనిగర్ తో పులియబెట్టి తీసుకుంటే మంచిది. థైరాయిడ్ హార్మోన్ల పనితీరుకి అంతరాయం కలిగిస్తుంది. హైపోథైరాయిడిజం ఉన్న వారు అసలు తినకపోవడమే మంచిది.

ఆరోగ్య ప్రయోజనాలు పొందటం కోసం క్యాబేజీ తక్కువగా తీసుకోవాలి. ఆకుకూరలు తినడం వల్ల పొట్ట ఉబ్బరం, పొత్తి కడుపు అసౌకర్యంగా ఉంటుంది. మితంగా తీసుకోవడం వల్ల వాతం పెరగకుండా ఉంటుంది. పిత్త సీజన్(సెప్టెంబర్-అక్టోబర్), కఫ సీజన్(మార్చి-ఏపిల్). ఈ సమయంలో పచ్చి క్యాబేజీ తీసుకోకుండా వండిన దాన్ని మాత్రమే తినాలి.

## వేసవిలో తియ్యటి పండ్లతో టేస్టీ ఐస్ క్రీములు ఇంట్లోనే చేసేయండిలా

వెనిల్లా, చాకొలెట్, బట్టర్ స్కాచ్... ఇలా రకరకాల ఐస్ క్రీములు బయట దొరుకుతాయి కదా, ఎప్పుడూ వాటినే తింటే బోరింగ్. ఇంట్లోనే తాజా పండ్లు ఐస్ క్రీములు తయారుచేసుకోండి. ఆరోగ్యకరం కూడా. మామిడి, కివీ, పుచ్చకాయలతో మూడు రకాల ఐస్ క్రీములు తయారు చేసుకోవచ్చు.

మ్యాంగో ఐస్ క్రీమ్

కావాల్సిన పదార్థాలు

కొబ్బరిపాలు - అరలీటరు
మామిడి పండు - ఒకటి
వెనిల్లా ఎసెన్స్ - ఒక స్పూను
మాపుల్ సిరప్ - అరకప్పు

తయారీ ఇలా

మామిడి పండ్లు గుజ్జును మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. దాన్ని తీసి ఒక గిన్నెలో వేయాలి. కొబ్బరిపాలు, వెనిల్లా ఎసెన్స్ వేసి బ్లెండర్లో బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మామిడి పండ్లు గుజ్జున గిన్నెలో వేసి బాగా గిలక్కొట్టాలి. మాపుల్ సిరప్‌ను కూడా మామిడి గుజ్జులో వేసి బాగా కలపాలి. ఐస్ క్రీమ్ మౌల్డ్ లో వీటిని వేయాలి. నాలుగ్గంటల పాటూ ఫ్రీజర్లో ఉంచితే మ్యాంగ్ ఐస్ క్రీమ్ రెడీ అయిపోతుంది.

..............................................

వాటర్ మెలన్ ఐస్ క్రీము

కావాల్సిన పదార్థాలు

పుచ్చకాయ - అర ముక్క
నిమ్మరసం - రెండు స్పూన్లు
చక్కెర - రుచికి సరిపడా

తయారీ ఇలా

పుచ్చకాయ గింజలను తీసి ముక్కలుగా చేసుకోవాలి. బ్లెండర్లో వేసి గుజ్జులా చేసుకోవాలి. ఆ గుజ్జును ఒక గిన్నెలో వేయాలి. ఆ గిన్నెలో చక్కెర పొడి, నిమ్మరసం కూడా వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ఐస్ క్రీమ్ మౌల్డ్‌లో వేసి ఫ్రీజర్లో పెట్టాలి. నాలుగ్గంటల తరువాత తీసి చూస్తే ఐస్ క్రీమ్ రెడీ.

..................

కివీ ఐస్ క్రీమ్

కావాల్సిన పదార్థాలు

కివీ పండ్లు -నాలుగు
చక్కెర - పావు కప్పు
క్రీమ్ - మూడు కప్పులు
వెనిల్లా ఎసెన్స్ - అర స్పూను

తయారీ ఇలా

కివీ పండ్ల బయటి పొరను తీసేసి చిన్న ముక్కలుగా కోసుకోవాలి. వాటిని మిక్సీలో వేసి మెత్తటి పేస్టులా చేసుకోవాలి. ఒక గిన్నెలో చక్కెర, క్రీమ్, వెనిల్లా ఎసెన్స్ వేసి బాగా కలపాలి. హ్యాండ్ బ్లెండర్ తో బాగా విస్క్ చేయాలి. ఇప్పుడు దానిలో ముందుగు చేసి పెట్టుకున్న పేస్టును కలపాలి. బాగా కలిపాక ఒక ట్రేలో వేయాలి. ఆ ట్రేను ఫ్రీజర్లో ఏడు నుంచి ఎనిమిది గంటల పాటూ ఉంచితే కివీ ఐస్ క్రీమ్ రెడీ అయినట్టే.



## ఈ లడ్డూ రోజుకోకటి తిన్నారంటే మీ సమస్యలన్నీ దూరం

మహిళలు ఆలివ్ విత్తనాలు ఎందుకు తినాలి?

ఆలివ్ గింజల్లో ఫైబర్, ప్రోటీన్ పుష్కలంగా ఉంటాయి. గ్రెలిన్ అని పిలిచే ఆకలి హార్మోన్లను అణచివేసేందుకు సహాయపడతాయి. సంతృప్తిని కలిగిస్తాయి. ఈ విత్తనఆలౌ తీసుకోవడం వల్ల జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. జీవక్రియ, మలబద్ధకం సమస్యకి చికిత్సలో సహాయపడతాయి. ఆలివ్ విత్తనాలు తీసుకుంటే మహిళల ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి.

ఆలివ్ లడ్డూలు

మహిళలు ప్రతిరోజు ఒక ఆలివ్ విత్తనాలతో చేసిన లడ్డూ తింటే మంచిది. రక్తహీనత సమస్య నుంచి బయట పడొచ్చు. ఈ లడ్డుని ఇంట్లోనే చాలా సులభంగా తయారు చేసుకోవచ్చు.

కావాల్సిన పదార్థాలు, ఆలివ్ విత్తనాలు- ఒక కప్పు

తురిమిన కొబ్బరి- అరకప్పు, యాలకుల పొడి- అర టీ స్పూన్

బెల్లం పొడి- పావు టీ స్పూన్, బాదం రేకులు- జీడిపప్పు- అర కప్పు

తయారీ విధానం

ఆలివ్ విత్తనాలు నీటిలో బాగా నానబెట్టుకోవాలి. తర్వాత ఒక పాన్ తీసుకుని అందులో నానబెట్టిన ఆలివ్ గింజలు, బెల్లం, కొబ్బరి వేసి బాగా కలపాలి. మీడియం మంట మీద వాటిని ఉడికించుకోవాలి. అందులో తరిగి పెట్టుకన్న జీడిపప్పు, బాదం వేసుకుని కలుపుకోవాలి. చల్లారిన తర్వాత లడ్డూలు మాదిరిగా చిన్న చిన్న ఉండలు చేసుకోవాలి. అంతే చాలా సింపుల్ టేస్టీ గా ఉండే ఆలివ్ విత్తనాల లడ్డూలు రెడీ అయిపోయినట్టే. వీటిని ఒక గాలి చొరబడని కంటైనర్ లో పెట్టుకుని ఫ్రిజ్ లో నిల్వ చేసుకోవచ్చు.

AP 4PG 26 - 1- 2026 MONDAYY qxp_Layout 1 26-01-2026 07:54 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com